సంపుటి :02 సంచిక :127 పేజీలు :04

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

బుధవారం 09, జూలై 2025

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పడమటిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం తన ఇద్దరు పిల్లలను తాను పాఠాలు చెప్పున్న బడికే పంపిస్తున్నారు. ప్రతిరోజూ తాను ఉదయం బడికి వెళ్లేటప్పుడు తన ఇద్దరు పిల్లలను బైక్‌పై ఎక్కించుకుని పాఠశాలకు తీసుకెళ్తున్నారు.





- రవాణా సమస్య ఉన్న గ్రామాల్లో సొంతంగా రవాణా ఖర్చులు
- సొంత వాహనంపైనే పిల్లలను బడికి తరలింపు
- పాఠాలు చెప్పున్న బడిలోనే తమ పిల్లల చదువులు
- ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు టీచర్ల ఆదర్శం

03

# పెద్ద మనసున్న మా స్టార్స్!

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం చెరువుకొమ్ము తండా ప్రాథమిక పాఠశాలలో సుమారు పదిమంది పిల్లలు చదువుతున్నారు. తల్లిదండ్రులు పొద్దుగాలనే వ్యవసాయపనులకు వెళ్తుండటం, పిల్లలను బడికి పంపించలేని తీరక లేకపోవడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బానోతు వెంకన్న గ్రామంలోకి వెళ్లి, పిల్లలను తన బైక్‌పై ఎక్కించుకుని బడికి తీసుకువస్తున్నారు.



హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచర ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సుధాకర్ తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించారు. బాడిబాట సమయంలో కొందరు గ్రామస్తులు 'మీ పిల్లలు ప్రైవేటులో చదువుతున్నారా? ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారా?' అని అడగటంతో ఉపాధ్యాయుడిలో తన కుమారుడిని కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలనే ఆలోచన వచ్చింది. అనుకున్నదే తడవుగా ఆయన ఆ పనిచేసి చూపించారు.

వరంగల్ జిల్లా నెక్కొండ హైస్కూల్‌కు పిల్లలను పంపాలని ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు రవాణా సౌకర్యం కల్పిస్తే పిల్లలను పంపిస్తామని చెప్పడంతో పాఠశాల ఉపాధ్యాయుడు వంగర లక్ష్మణ్ తన స్నేహితుడైన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కిరణ్‌ప్రసాద్‌ను ఒప్పించి ఒక ఆటోడ్రైవర్‌ను పురమాయించారు. కిరణ్‌ప్రసాద్ ప్రతినెలా ఆటోడ్రైవర్‌కు రూ.6,500 చెల్లిస్తున్నారు.

ఇలా.. ఉమ్మ డి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు సర్కార్ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు, విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పిస్తూ, ఇతర తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలిచేందుకు కొందరు తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చర్చి ఆదర్శంగా నిలుస్తున్నారు.

–అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



# రైట్.. రైట్

ఇసుక అక్రమ రవాణా దారులతో కొందరు క్షేత్రస్థాయి అధికారుల అవగాహన

04

- వివిధ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఇసుక డంప్ లు
- పగలు ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా డంప్ లకు ఇసుక తరలింపు
- రాత్రివేళ డంప్ ల నుంచి టిప్పర్లు, లారీల ద్వారా నగరాలకు చేరుతున్న ఇసుక
- నిఘా విభాగాలు రంగంలోకి దిగిన సమయంలో వెలుగులోకి వస్తున్న అక్రమ దందా

భూపాలపల్లి జిల్లాలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు ఇసుక రవాణాలో సహకరించాలని ఆదేశించినా, కొందరు అధికారులు మాత్రం ఇసుక అక్రమ రవాణాదారులకు పరోక్షంగా అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ దందాకు అధికారుల సహకారం ఎలా ఉందో, దాని పర్యవసానాలు ఏంటో, తాజాగా రేగొండలో జరిగిన ఘటనతో ఈ వ్యవహారం ఎలా వెలుగులోకి వచ్చిందో ఈ కథనంలో చూద్దాం.

– అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి



# అనధికారిక లే ఔట్ లు తొలగించాలి



- మున్సిపల్ స్థలాలను రక్షించాలి
- నగర మేయర్ గుండు సుధారాణి
- టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం

04

# తెలంగాణకు ఎరువుల కొరత రానివ్వం



కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా

04

## కార్మికుల జీవితాలతో కేంద్రం చెలగాటం

**- సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: కార్మికుల జీవితాలతో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాల పల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు, బుధవారం టేకుమట్ల మండల కేంద్రంలో వామపక్ష కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపులో భాగంగా ఆశా కార్యకర్తలు ఆటో కార్మికులు హమాలి కార్మికులు పాల్గొని సంపూర్ణంగా మద్దతు తెలిపారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. కార్యక్రమంలో ఐరెడ్డి. తిరుమల. కట్ల సునీత. సుజాత. శాంత సరిత



రాజేశ్వరి మానస  రాజయ్య కుమారస్వామి కన్నూరి రమేష్ రాజయ్య తిరుపతి రాజేందర్ దేవరాజు షాపు యజమాని మచ్చసారయ్య పాల్గొన్నారు,

## అక్రమ ఇసుక నిల్వలపై టాస్క్ ఫోర్స్ దాడులు

రేగొండ, జూలై 9 (అక్షర దర్బార్): మండల కేంద్రంలో అక్రమ ఇసుక నిల్వలపై టాస్క్ ఫోర్స్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. చెక్‌పోస్టు సమీపంలో అనుమతుల్లేకుండా నిల్వ చేసిన ఇసుకను జేసీబీ సాయంతో రెండు లారీల్లో తరలిస్తుండగా అధికారులు పట్టుకుని వాహనాలను సీజ్ చేశారు.  రేగొండ ఎస్సై సందీప్ కుమార్ అందించిన వివరాల ప్రకారం, టాస్క్ ఫోర్స్ ఇచ్చిన సమాచారం మేరకు రేగొండ పోలీసులు రంగంలోకి దిగి జేసీబీ, రెండు లారీలను స్టేషన్‌కు తరలించి యజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.





## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

అక్షరదర్బార్, హనుమకొండ: ములుగు రోడ్ హనుమాన్ గుడి సమీపంలోని టీజీ టీడబ్ల్యూఆర్ బాలికల కళాశాలలో బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జరిగింది. డ్రగ్స్, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అవగాహన, ప్రతిజ్ఞ చేశారు. చదువుతో పాటు సంస్కారంతో జీవించాలని, బంగారు భవిష్యత్తుకు ఇష్టంతో కష్టపడి చదువుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఎడ్యుకేటర్ అలువాల తేజస్వి ఉన్నారు.



## ఓపీఎస్ అమలు చేయాలి

అక్షర దర్బార్ క్రైమ్, భూపాలపల్లి : సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని టీఎన్జీవోస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ బూరుగు రవి డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పలు ముఖ్యమైన తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి.ఈ సమావేశంలో పీఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల విడుదల, ఈహెచ్ఎస్ స్కీం అమలు, భూపాలపల్లికి బ్యాడ్ క్లైమేట్ అలవెన్స్ మంజూరు వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగుల సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దశరథ రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షఫీ అహ్మద్, జ్ఞానేశ్వర్ సింగ్, సురేందర్ రెడ్డి, వంశీకృష్ణ వేణు, మురళీధర్ రెడ్డి, జమాల్  పాల్గొన్నారు.

# పట్టాభిరాంకు ఘన నివాళి

- **మేజిక్, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరని లోటు: వరంగల్ మేజీషియన్స్ అసోసియేషన్**




వరంగల్, జూలై 9 (అక్షరదర్బార్): ప్రముఖ ఇంద్రజాలికుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు డా. బీవీ పట్టాభిరామ్ మృతికి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామ్ కళ్యాణ్ మాట్లాడుతూ, పట్టాభిరామ్ ఆత్మీయంగా మేజిక్ విద్యను అభివృద్ధి చేసి, నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి జీవితాన్ని మారుస్తారని చెప్పారు. గౌరవాధ్యక్షులు దశరథం, శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఆయన ఉపన్యాసాలు దేశ వ్యాప్తంగా లక్షల మందికి స్ఫూర్తినిచ్చాయన్నారు. మేజిక్, వ్యక్తిత్వ వికాసం అంశాలపై ఎన్నో పుస్తకాలు రచించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి వినయ్ లాజరస్, గౌరవ సలహాదారులు మార్తారవి, ఆనంద్ కుమార్, సభ్యులు బిక్షపతి, రాజశేఖర్ ఆశ్రిత తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**సూపరింటెండెంట్  కు వినతిపత్రం ఇచ్చిన ఉద్యోగులు**



పరకాల, జూలై 9 (అక్షర దర్బార్): పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ గౌతమ్ చౌహాన్‌కు వినతిపత్రం సమర్పించారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రేడియోగ్రాఫర్ రాచమల్ల కృష్ణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్న డిమాండ్‌తో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలలో భాగంగా, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపామని పేర్కొన్నారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26,000 చెల్లిస్తూ, క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విష్ణుమూర్తి, సునంద, విజయ లక్ష్మి, కరుణాకర్, రమేష్, నాగమణి, పద్మ, కవిత, సంధ్యారాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కృష్ట సేవా పథకానికి ఏఎస్పీ నరేష్ కుమార్

**భూపాలపల్లి జిల్లాకు గౌరవం తీసుకువచ్చిన పోలీస్ అధికారి**



భూపాలపల్లి, జూలై 9 (అక్షర దర్బార్ – క్రైమ్): పోలీసు శాఖలో 34 సంవత్సరాలుగా విశేష సేవలందిస్తున్న భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ అంగోత్ నరేష్ కుమార్‌కు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రదానం చేసే అతి ఉత్కృష్ట సేవా పతకం లభించింది. 1991లో ఎస్ఐగా తన సేవలను ప్రారంభించిన నరేష్ కుమార్, 2006లో సీఐగా, 2017లో డీఎస్పీగా, 2023లో అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు పొందారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో అడిషనల్ డీసీపీగా, ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. నేరాల పరిశోధనలో విశేష నైపుణ్యంతో నిందితులకు జీవిత ఖైదు విధించేలా విజయవంతంగా విచారణలు చేపట్టడం, శాంతి భద్రతల పరిరక్షణలో నిష్టతో పనిచేయడం ఈ గుర్తింపునకు దోహదం చేశాయి. గతంలోనూ ఆయన సేవా పథకం, కఠిన సేవా పథకం, ప్రెసిడెంట్ గ్యాలంటరీ మెడల్‌లను పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఐపీఎస్ నరేష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

అక్షర దర్బార్ చిట్యాల : చల్లగరిగె గ్రామపంచాయతీ ఆవరణలో ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐకెపిసిసి రమణాదేవి, సింధు మహిళా సంఘం తొలి లీడర్ సంత పూరి భాగ్యను ఆదర్శ మహిళగా సన్మానించారు. మహిళా సంఘాల ద్వారా అభివృద్ధి సాధించిన ఆమె, గ్రామ మహిళలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. 60 ఏళ్ల పైబడిన మహిళలతో పాటు 15-18 ఏళ్ల బాలికలను సంఘాల్లో చేర్పించాల్సిందిగా సూచించారు. గ్రామైక్య సంఘం ప్రతినిధులు, వివో ఏ తడక్, శ్వేత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




## ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం

**చిట్యాలలో జెండా ఎగురవేసిన టౌన్ కార్యదర్శి అభిజ్ఞ గౌడ్**

చిట్యాల, జూలై 9 (అక్షర దర్బార్): ఏబీవీపీ77వ ఆవిర్భావ దినోత్సవాన్ని చిట్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. టౌన్ కార్యదర్శి బుర్ర అభిజ్ఞ గౌడ్ జెండా ఎగురవేసి, నినాదాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిజ్ఞ గౌడ్ మాట్లాడుతూ, "ఏబీవీపీ దేశవ్యాప్తంగా జాతీయ భావజాలంతో విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దిన అతి పెద్ద విద్యార్థి సంఘం" అన్నారు. విద్య, దేశభక్తి, సేవా దృక్పథంతో సమస్యల పరిష్కారానికి సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ఏబీవీపీ కీలకపాత్ర పోషించిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళ సాయిచరణ్, అజయ్, కృష్ణ, శశి, వర్ధన్, బుర్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 'మల్లికాంబ'లో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

అక్షరదర్బార్, హనుమకొండ : మంత్రి సీతక్క జన్మదినాన్ని హనుమకొండ బాలసముద్రలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఆమె ఉద్యమ సహచరులు కంకణాల విజయ – సంతోష్ దంపతుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మనోవికాస కేంద్రంలోని విద్యార్థులకు అన్నదానం చేసి, పండ్లు పంపిణీ చేశారు. వేడుకలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, సీనియర్ జర్నలిస్టు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్ర ఐజేయు నేత వల్లాల వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అతిథులు మాట్లాడుతూ, "సీతక్క ఉద్యమ కాలం నుంచి ప్రజల కోసం పోరాడుతూ, రాజ్యాంగబద్ధ పదవిలోకి ఎదిగి ప్రజాసేవకు అంకితమయ్యారు" అని కొనియాడారు. కరోనా సమయంలో పునాది స్థాయి ప్రజలకు ఆమె అందించిన సేవలను గుర్తు చేశారు. ఆమె సేవా మానవతా తత్వం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే–ఐజేయు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, ఉపాధ్యక్షులు ఊటుకూరు సాయిరాం, కుటుంబ సభ్యులు సృజన, కృష్ణ, శ్రీజిత, తక్షీ, కేంద్రం నిర్వాహకురాలు రామలీల తదితరులు పాల్గొన్నారు.





# మనసున్న మాస్టార్స్

- పేదింట పిల్లలు చదువుకునేందుకు ముందడుగు
- రవాణా సమస్య ఉన్న గ్రామాల్లో సొంతంగా రవాణా ఖర్చులు
- సొంత వాహనంపైనే పిల్లలను బడికి తరలింపు
- పాఠాలు చెప్తున్న బడిలోనే తమ పిల్లల చదువులు
- ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు టీచర్ల ఆదర్శం



తాను పని చేస్తున్న పాఠశాలలో అడ్మిషన్ తీసుకుంటున్న టీచర్



పిల్లలను తాను పాఠాలు చెప్తున్న బడికి తీసుకెళ్తున్న ఉపాధ్యాయుడు

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : వరంగల్ జిల్లా నెక్కొండ హైస్కూల్‌కు పిల్లలను పంపాలని ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు రవాణా సౌకర్యం కల్పిస్తే పిల్లలను పంపిస్తామని చెప్పడంతో పాఠశాల ఉపాధ్యాయుడు వంగర లక్ష్మణ్ తన స్నేహితుడైన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కిరణ్‌ప్రసాద్‌ను ఒప్పించి ఒక ఆటోడ్రైవర్‌ను పురమాయించారు. కిరణ్‌ప్రసాద్ ప్రతినెలా ఆటోడ్రైవర్‌కు రూ.6,500 చెల్లిస్తున్నారు.

- మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పడమటిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం తన ఇద్దరు పిల్లలను తాను పాఠాలు చెప్తున్న బడికే పంపిస్తున్నారు. ప్రతిరోజూ తాను ఉదయం బడికి వెళ్లేటప్పుడు తన ఇద్దరు పిల్లలను బైక్‌పై ఎక్కించుకుని పాఠశాలకు తీసుకెళ్తున్నారు.
- మహబూబాబాద్ జిల్ల మండలం మహబూబాబాద్ చెరువుకొమ్ము తండా ప్రాథమిక పాఠశాలలో సుమారు పదిమంది పిల్లలు చదువుతున్నారు. తల్లిదండ్రులు పొద్దుగాలనే వ్యవసాయపనులకు వెళ్తుండటం, పిల్లలను బడికి పంపించలేని తీరక లేకపోవడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బానోతు వెంకన్న గ్రామంలోకి వెళ్లి, పిల్లలను తన బైక్‌పై ఎక్కించుకుని బడికి తీసుకువస్తున్నారు.
- హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచర ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సుధాకర్ తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించారు. బాడిబాట సమయంలో కొందరు గ్రామస్తులు 'మీ పిల్లలు ప్రైవేటులో చదువుతున్నారా? ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారా? ' అని అడగటంతో ఉపాధ్యాయుడిలో తన కుమారుడిని కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలనే ఆలోచన వచ్చింది. అనుకున్నదే తడవుగా ఆయన ఆ పనిచేసి చూపించారు.

ఇలా.. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు సర్కార్ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు, విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పిస్తూ, ఇతర తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలిచేందుకు కొందరు తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్చి ఆదర్శంగా నిలుస్తున్నారు.
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు కేవలం బోధనకే పరిమితమయ్యాకుండా, విద్యార్థుల భవిష్యత్ కోసం తమ కర్తవ్యాన్ని మించి చర్యలు చేపడుతున్నారు. విద్యార్థుల సంఖ్య పెంపు, వారికి అవసరమైన రవాణా సదుపాయాల కల్పన, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఆదర్శంగా నిలవడంలో ఈ ఉపాధ్యాయులు దార్శనికులుగా నిలుస్తున్నారు. సాధారణంగా సర్కార్ బడుల్లో ఉపాధ్యాయుని పాత్ర కేవలం బోధనకే పరిమితమయ్యే విషయం కాదు. విద్యాశాఖ రూపొందించిన విధివిధానాల ప్రకారం, ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల నైపుణ్యాలను వికసింపజేయడమే కాక, పాఠశాల పరిపాలనలోనూ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్య బోధనతో ప్రారంభించి, సమాజంలో విద్యాభివృద్ధికి దోహదపడే విధంగా తమ సేవలను విస్తరించాల్సి ఉంటుంది. విద్యార్థుల అభివృద్ధిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైతే వారిలో మెరుగుదల కోసం అదనపు శ్రమ చేయాల్సి ఉంటుంది. నిరంతర మూల్యాంకన విధానం ప్రకారం విద్యార్థుల శ్రమ ఫలితాలను సవ్యంగా గమనిస్తూ, వారి బలహీనతలపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుంది. విద్యార్థుల హాజరు విషయంలో తగిన పర్యవేక్షణ అవసరం. ఈ విషయంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కొందరు ఉపాధ్యాయులు చొరవ తీసుకుంటున్నారు. కొందరు సొంతడబ్బు వెచ్చించి, మరికొందరు తమ సొంత వాహనాలపై విద్యార్థులను పాఠశాలలకు తీసుకెళ్తున్నారు. ఇంకొందరు తాము పాఠాలు చెప్తున్న బడిలోనే తమ పిల్లలను చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వారందరికీ అభినందనలు తెలపాల్సిందే. ఈ తరహా చర్యలు, విద్యాపరంగా ఎదురవుతున్న అనేక సవాళ్లకు ఈ ఉపాధ్యాయులు వినూత్న పరిష్కారాలను చూపుతున్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

## చిట్యాల హాస్పిటల్ లో వామపక్షాల సమ్మెకు మద్దతుగా నిరసన



అక్షర దర్బార్, చిట్యాల : దేశవ్యాప్తంగా వామపక్షాలు ఇచ్చిన సమ్మె పిలుపు మేరకు చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు మద్దతుగా నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి కార్పొరేషన్ విధానం అమలు చేయాలని కోరుతూ, ఆల్ రికగ్నైజ్డ్ యూనియన్లు సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ నిరసన జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ & హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్కూరి నరేందర్, రాష్ట్ర నాయకులు కిషోర్ పాల్గొన్నారు. ఉద్యోగులు రమణ, స్వామి, రఘు, సంధ్య, శ్రీకాంత్, మహేందర్, కళ్యాణ్, రాజేష్, కుమార్, భిక్షపతి, శంకర్, శశికుమార్, శారదా, కోమల పాల్గొన్నారు.

# కేటీఎస్ సేన భూపాలపల్లి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా అరవింద్

## - నియామక పత్రాన్ని అందజేసిన వీసం భరత్ రెడ్డి




అక్షర దర్బార్, భూపాలపల్లి: గణపురం మండలంలోని బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన మిట్టపెల్లి రవీందర్ ను భూపాలపల్లి నియోజకవర్గం కేటీఆర్ సేన ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్ అదేశాల మేరకు కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు మీసం భరత్ రెడ్డి ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గ కెటిఆర్ సేన ప్రధాన కార్యదర్శిగా మిట్టపెల్లి అరవింద్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని అన్నారు. ఈ మేరకు నియమక పత్రాన్ని రవీందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లడుతూ... నా ఎన్నికకు సహకరించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి, బిఆర్ఎస్ పార్టి జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతికి, రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహార్ కి, జిఎంఆర్ఎం ట్రస్టు చైర్మెన్ రాష్ట్ర నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు వీసం భరెత్ రెడ్డికి, నియొజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియొజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు, చిట్యాల మండల కెటిఆర్ సేన అధ్యక్షులు తిరపతి, (ట్రిమ్స్) మాజి కౌన్సిలర్ బేతోజు భరత్ చారి, యూత్ నాయకులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి: సీఐటీయూ

చిట్యాల, జూలై 9 (అక్షర దర్బార్):కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. బుధవారం చిట్యాలలో నిర్వహించిన ర్యాలీలో రైతు సంఘం నాయకులు చింతాల రజినీకాంత్, డివైఎఫ్ఐ నేత భూక్యా నవీన్ పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, శ్రమిక బీమా కల్పించాలని కోరారు. ఆశ వర్కర్లు, పంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శుభాకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్ళపల్లి మండల వాస్తవ్యులు బండారి విజయ రామస్వామి గార్ల కుమారుడు వినయ్,శ్రీజ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి ఆశీర్వదించారు. అనంతరం మొగుళ్ళపల్లి మండలం పర్లపల్లి గ్రామ వాస్తవ్యులు కాల్వ రాములు –రజిత గార్ల కుమార్తె అక్షిత నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు వారి వెంట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనధికారిక లే ఔట్ లు తొలగించాలి

- మున్సిపల్ స్థలాలను రక్షించాలి
- నగర మేయర్ గుండు సుధారాణి
- టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం

అక్షరదర్బార్, వరంగల్: బల్దియా పరిధిలోని అనధికారిక లే ఔట్ లను గుర్తించి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్ లో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మేయర్ సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో అనధికారిక లే ఔట్ ప్లాట్ లను కొనుగోలు చేయకూడదని, వీటి పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించడానికి టౌన్ ప్లానింగ్ విభాగం వివిధ సామాజిక మాధ్యమాలు, కరపత్రాలు, ఫ్లెక్సీల ద్వారా అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపద్యంలో నగర వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి వారికి నోటీసులు అందించి ప్రాణ, ధన నష్టం కలుగ కుండా ఖాళీ చేయించాలని, అపార్ట్మెంట్ లలో గల సెల్లార్ ప్రాంతాల్లో విద్యుత్ ఉపకరణాలు లేకుండా చూడాలని ఈ సందర్భంగా మేయర్ సుధారాణి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు శ్రీనివాస్ రెడ్డి, రజిత, యెర్షాద్, ప్రశాంత్ తోపాటు టీపీఎస్ లు, టీపీబీఓలు తదితరులు పాల్గొన్నారు.





# సార్వత్రిక సమ్మె సక్సెస్

- కార్మికుల నినాదాలతో హోరెత్తిన ఉమ్మడి వరంగల్ జిల్లా
- కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలపై నిరసనలు

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ పార్టీలు, అనుబంధ సంఘాలు, ఉద్యోగులు, కార్మికుల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీలు చేపట్టారు. మొత్తానికి సార్వత్రిక సమ్మె సక్సెస్ అయింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దేశంలోని ప్రభుత్వ ఉద్యోగులు, కార్మిక హక్కులు కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకవస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి నాడు పోరాడి సాధించుకున్న పాత చట్టాలనే తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఏళ్ల తరబడి వస్తున్న ఉద్యోగ, కార్మిక హక్కులను అణచివేసే కుట్రలో భాగంగానే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకవస్తుందని ఆరోపించారు. ఇకనైనా కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేదంటే దేశవ్యాప్తంగా కార్మికులు ప్రజలు బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



# తెలంగాణకు ఎరువుల కొరత రానివ్వం

- కేంద్ర ఎరువులశాఖ మంత్రి జేపీ నడ్డా

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: తెలంగాణకు యూరియా కోటా పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కోరారు. యూరియాను సాగేతర రంగాలకు మళ్లించకుండా చూడాలన్నారు. అన్ని జిల్లాలకు యూరియా పంపిణీ చేసేలా చూడాలని సూచించారు. దీనిపై బుధవారం కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా స్పందించారు. రైతుల అవసరాల మేరకు ఎరువులను సరఫరా చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో యూరియా వినియోగం పెరగడంపైనా నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2024– యాసంగిలో యూరియా అమ్మకాలు 21శాతం పెరిగాయన్న ఆయన.. సేంద్రియ సాగు ప్రోత్సాహానికి కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు.




- ఇసుక అక్రమ రవాణా దారులతో కొందరు క్షేత్రస్థాయి అధికారుల అవగాహన
- వివిధ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఇసుక డంప్ లు
- పగలు ట్రాక్టర్ల ద్వారా ఆక్రమంగా డంప్ లకు ఇసుక తరలింపు
- రాత్రివేళ డంప్ ల నుంచి టిప్పర్లు, లారీల ద్వారా నగరాలకు చేరుతున్న ఇసుక
- నిఘా విభాగాలు రంగంలోకి దిగిన సమయంలో వెలుగులోకి వస్తున్న అక్రమ దందా
- తాజాగా రేగొండ పోలీసు స్టేషన్ కు కూత వేటు దూరంలో ఇసుక డంప్ వద్ద రెండు టిప్పర్లు, జేసీబీ పట్టివేత

# రైట్..రైట్

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక రవాణాలో లబ్ధిదారులకు సహకరించాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ అనేక అడ్డంకులు సృష్టిస్తున్న కొందరు అధికారులు ఇసుక అక్రమ రవాణాదారులకు మాత్రం తమ వంతు హెల్ప్ చేస్తున్నారు. వాగులు, మానేరు, గోదావరి నుంచి ఇసుక అక్రమ రవాణాకు రైట్ చెప్తున్నారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు కొందరు ఇసుక అక్రమ రవాణా దారులతో అవగాహన కుదుర్చుకుని ముడుపులు పొందుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇసుక అక్రమ రవాణా దారులు ఓపెన్ గా ఇసుక డంప్ లను నిర్వహిస్తున్నారు. పగలు ట్రాక్టర్ల ద్వారా డంప్ లకు అక్రమంగా ఇసుకను తరలిస్తూ రాత్రివేళ డంప్ ల నుంచి టిప్పర్లు, లారీల ద్వారా నగరాలకు చేర్చుతున్నారు. భూపాలపల్లి జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ వ్యవహారం అడ్డూ అదుపు లేకుండా సాగుతుంది. తమకందిన సమాచారంతో నిఘా విభాగాలు రంగంలోకి దిగిన తర్వాత ఈ అక్రమ దందా వెలుగులోకి వస్తుంది. తాజాగా రేగొండ మండలంలో ఇదే జరిగింది. ఎక్కడో మారుమూలన కాదు రేగొండ పోలీసు స్టేషన్ కు కూత వేటు దూరంలో ఇసుక అక్రమ రవాణా దారులు నిర్వహిస్తున్న ఒక డంప్ వద్ద మంగళవారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు రెండు టిప్పర్లు, ఒక జేసీబీని పట్టుకుని సీజ్ చేశారు.

## - ఇసుక అక్రమ డంపులు

భూపాలపల్లి జిల్లాలోని వివిధ మండలాల్లో కొందరు వ్యక్తులు ఇసుక అక్రమ రవాణే తమ వ్యాపారంగా ముందుకు సాగుతున్నారు. రేగొండ మండలంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఈ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కొందరు ఇసుక అక్రమ రవాణాలో తమ దారి రహదారి అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో అక్రమంగా డంప్ లను ఏర్పాటు చేసి పగలు తమ ట్రాక్టర్ల ద్వారా మానేరు ఇసుకను టేకుమట్ల మండలంలోని కాల్వపల్లి, తదితర ప్రదేశాల నుంచి, వివిధ వాగుల నుంచి కూడా ఇసుకను అక్రమంగా డంప్ లకు తరలిస్తున్నారు. దీన్ని రాత్రివేళ టిప్పర్లు, లారీల్లో దర్జాగా డంప్ ల వద్ద జేసీబీతో లోడ్ చేసి వరంగల్ హైదరాబాద్ మహా నగరాలకు చేర్చుతున్నారు. రేగొండ మండల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఇలా డంప్ లు కొనసాగుతున్నట్లు తెలిసింది. ఇసుక అక్రమ రవాణాదారులు తమ ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీలను ఇసుక అక్రమ రవాణాకే వినియోగిస్తున్నారు.

## - టిప్పర్లు, జేసీబీ పట్టివేత

రేగొండ మండల కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఒక ఇసుక డంప్ వద్ద భూపాలపల్లి జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం రాత్రి రెండు టిప్పర్లు, ఒక జేసీబీని పట్టుకొని సీజ్ చేశారు. ఈ డంప్ లో నిల్వ ఉన్న ఇసుక అక్రమంగా నిలువ చేసిందని, ట్రాక్టర్ల ద్వారా వచ్చిన ఈ డంప్ లోని ఇసుకను టిప్పర్లలో లోడ్ చేసే క్రమంలోనే టాస్క్ ఫోర్స్ పోలీసులు టిప్పర్లు, జేసీబీని పట్టుకున్నారని తెలిసింది. ఈ డంప్ రేగొండ పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలోనే ఉండటం గమనార్హం. అంతేకాదు టాస్క్ ఫోర్స్ పోలీసులు రేగొండలో ఇసుక అక్రమ డంప్ వద్ద టిప్పర్లు, జేసీబీని పెట్టుకోవడంతో స్థానిక పోలీసుల తీరుపై చర్చ తెరపైకి వచ్చింది.

## - అధికారుల సహకారం

ఇసుక అక్రమ రవాణా దారులకు క్షేత్రస్థాయిలోని కొందరు అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నట్లు తెలుస్తోంది. పగలు ట్రాక్టర్ల ద్వారా, రాత్రి వేళ టిప్పర్లు, లారీల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తుల నుంచి సదరు అధికారులకు నెలవారి ముడుపులు ముడుతున్నట్లు టాక్ ఉంది. ఇసుక అక్రమ రవాణా దారులకు, వీరికి సహకరిస్తున్న అధికారులకు మధ్య ట్రాక్టర్, టిప్పర్, లారీ వారీగా నెలవారి ముడుపులపై ఒక అవగాహన కుదిరినట్లు ప్రచారంలో ఉంది. ఇసుక డంప్ ల నిర్వహణ కూడా ఇందులో భాగమేనని సమాచారం. ఫలితంగా మండల కేంద్రాల్లో సైతం ఇసుక అక్రమ డంప్ ల నిర్వహణ, ఇసుక అక్రమ రవాణా దర్జాగా సాగుతున్నట్లు తెలుస్తుంది. అందినంత దండుకుంటున్న అధికారులు ఇసుక అక్రమ రవాణా దారులకు దన్నుగా నిలుస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

# కాళేశ్వరం వద్ద గోదావరి పరవళ్లు

అక్షరదర్బార్, కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద బుధవారం నీటిమట్టం గంట గంటకు పెరుగుతున్నది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గాను గోదావరి, ప్రాణహిత నదులు జలకళను సంతరించుకున్నాయి. ప్రస్తుతం జలకళతో త్రివేణి సంగమం కళకళలాడుతున్నది. ప్రస్తుతం వరద కాళేశ్వరంలోని జ్ఞాన సరస్వతి, సరస్వతి పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద 6.9 మీటర్ల మేర నీటిమట్టం నమోదైంది. అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని మేడిగడ్డ బరాజ్ కూ వరద తాకిడి పెరిగింది. బరాజ్ లోకి 1,11,600 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. నీటిపారుదలశాఖ అధికారులు దిగవకు వరద నీటిని వదులుతున్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కు తీసుకోవాలి

*** వరంగల్ నగరంలో భారీ కార్మిక ప్రదర్శన**

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్ కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి వరంగల్ చౌరస్తా వరకు వందలాది మంది కార్మికులతో మహా ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, ఏఐసిటియు రాష్ట్ర నాయకులు నర్ర ప్రతాప్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పాశం రవి, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ, ఐఎఫ్ టియు జిల్లా నాయకులు బండి కుమార్, సంఘీభావంగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, న్యూ డెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు, రైతు సంఘాల నాయకులు సోమిడి శ్రీనివాస్, సుధమల్ల భాస్కర్, నాయకులు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న చట్టాలన్నింటినీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక్క కలం పోటుతో నిర్వీర్యం చేస్తోందని, కార్మిక చట్టాలను అమలు చేయకుండా ఇప్పటికే తనిఖీలకు చరమగీతం పాడారని పేర్కొన్నారు. 'హైర్ అండ్ ఫైర్' విధానాన్ని యాజమాన్యాలకు వదిలేశారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి యాకుబ్, జిల్లా సహాయ కార్యదర్శి గుండె బద్రి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జిల్లా అధ్యక్షుడు ఎండి బషీర్ మై పాషా, జన్ను ప్రకాష్, ఏఐసీటియు జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్ లతో పాటు కార్మిక రంగాలలో పనిచేసిన నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.





# విద్యుత్ ఉద్యోగుల విధుల బహిష్కరణ

అక్షరదర్బార్, హనుమకొండ: నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్ ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన వర్క్ బాయ్ కాట్ (విధుల బహిష్కరణ) కార్యక్రమంలో ట్రాన్స్ కో వరంగల్ ములుగు రోడ్డు జోనల్ ఆఫీస్ ఆవరణలో విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ ఆలోచన మానుకోవాలని లేనిచో విద్యుత్ ఉద్యోగులు మెరుపు సమ్మెకు దిగడానికి వెనుకాడరని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో టీజీపీఈఏ అసోసియేషన్ నాయకులు వెంకటేశ్వర్లు, పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు మాధవ రెడ్డి, 327 యూనియన్ నాయకులు మోహన్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు నాదం, ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు రాజకుమార్, దేవా, కుమారస్వామి, యాకూబ్ పాషా, సందీప్, రాజిరెడ్డి , శ్రీనివాస్, మణికంఠ, సజని, రుబియా, భాను, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



అక్షర దర్బార్,పరకాల : పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ, మండలంతో పాటు నడికూడ మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇప్పటివరకు నియోజకవర్గవ్యాప్తంగా 4,030 మంది లబ్ధిదారులకు రూ.27 కోట్లు 63 లక్షలు 72,700 మంజూరైనట్లు వెల్లడించారు. ప్రజల సంక్షేమం కోసం తాము కట్టుబడి ఉన్నామని, ఎటువంటి రాజకీయ భేదభావాలు లేకుండా ప్రభుత్వ సహాయాన్ని అందజేస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# తోటి స్నేహితురాలికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్,మల్హర్ : తాడిచెర్ల గ్రామంలో మానవత్వం పరిమళించింది. స్థానిక ఉన్నత పాఠశాలలో 2005–06లో పదో తరగతిలో కలిసి చదువుకున్న స్నేహితురాలు సుజాత జీవితంలో ఎదురైన కష్టాలను తెలుసుకున్న ఆమె తోటి స్నేహితులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. భర్త మరణంతో ముగ్గురు పిల్లలతో ఆర్థికంగా కష్టాలు పడుతున్న సుజాతకు రూ. 22వేల నగదు సాయం అందజేశారు. కార్యక్రమంలో స్నేహితురాళ్లు హాసిని, కల్పన, రజిత, శ్రావణి, నవత, నిరోష, స్వప్న, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కష్టాలు

- **మొగుళ్ళపల్లిలో క్యూలైన్లలో నిలిచిన రైతులు**

అక్షర దర్బార్,మొగుళ్లపల్లి : వానకాలం సాగు ప్రారంభమైనప్పటికీ యూరియా లభ్యతలో అంతరాయం ఏర్పడటంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం మొట్లపల్లి రైతు సేవా కేంద్రానికి వచ్చిన 400 బస్తాల యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో నిలబడ్డారు. అయితే అవసరానికి సరిపడా ఎరువు అందుబాటులో లేకపోవడంతో రైతుల్లో అసంతృప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో అక్షర దర్బార్ మాట్లాడిన వ్యవసాయ శాఖ అధికారి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, "మండలానికి అవసరమైన 160 టన్నుల యూరియాకు బదులు కేవలం 60 టన్నులే రావటంతో సరఫరాలో అంతరాయం ఏర్పడింది," అని తెలిపారు. డిపి మిషన్‌లో సాంకేతిక లోపం వల్ల పంపిణీ మరింత ఆలస్యం అవుతోందని పేర్కొన్నారు. అయితే త్వరలోనే రైతులకు మూడు బస్తాల చొప్పున యూరియా అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందనీ, రెండు మూడు రోజుల్లో సమస్య తగ్గుతుందని భరోసా ఇచ్చారు.



# మాజీ ఎమ్మెల్యే గండ్రను కలిసిన కేటీఆర్ సేన నాయకులు



భూపాలపల్లి, జూలై 9 (అక్షర దర్బార్): భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని మంగళవారం కేటీఆర్ సేన నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మిట్టపెల్లి అరవింద్, శాయంపేట మండల అధ్యక్షుడిగా రాకేష్ గార్లను నియమించిన నేపథ్యంలో వారికి శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కేటీఆర్ సేన సభ్యులు కృషి చేయాలని, అధికార కాంగ్రెస్ పార్టీ అబద్దాల ప్రచారాలను సోషల్ మీడియాలో ఎండగట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నింటి మణిదీప్, యువ నాయకులు సికిందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# నడికూడ నూతన తహసీల్దార్ గా రాణి

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల నూతన తహసిల్దారుగా బుధవారం పి. రాణి పదవి బాధ్యతలు చేపట్టారు. నడికూడ మండల తాహసిల్దారుగా పనిచేసిన రవీందర్ రెడ్డి ఇక్కడి నుండి ట్రాన్స్ఫర్ అవడంతో ఆమె పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఆమె గతంలో హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల తాహసిల్దార్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తరుణంలో ఎలక్షన్ సమయంలో ఇల్లంతకుంట తాహసిల్దార్ గా వెళ్లి బాధ్యతలు చేసిన అనంతరం ఎలక్షన్స్ అయిపోగానే హనుమకొండ కలెక్టర్ ఆఫీసులో రిపోర్ట్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నడికూడ మండల తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. నూతన తాహసిల్దార్ రాణి కి తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పూల బోకెతో శుభాకాంక్షలు తెలిపారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915